

దాచేపల్లిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



రెంటచింతల మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్



జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



భారీ జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

క్లుప్తంగా

పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక



పిడుగురాళ్లరూరల్: ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పరిపాలను చూసి ఎంతో మంది వైఎస్సార్ సీపీ వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సరావుపేటలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నివాసంలో జూలకల్లు గ్రామానికి చెందిన పలు ఎస్సీ కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాగా ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నడిపిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పైనే ఆధారపడి ఉందని, ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కోరుకుంటున్నారని ఆయన అన్నారు. అందుకు నిదర్శనమే నిన్న తుమ్మలచెరువు, జూలకల్లు గ్రామాల నుంచి వచ్చి పార్టీలో చేరారు. అనంతరం ఎల్ పిచ్చయ్య, మరికొంత మందికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంబాబు, వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఇ. పావులమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దాచేపల్లి: మండలంలోని మాదినపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ దండే నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, తంగెడ, ముత్యాలంపాడు, భట్రుపాలెం, కాట్రపాడు గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చక్రవర్తి



దాచేపల్లి : మండల తహసీల్దార్(ఇన్‌చార్జీ)గా కెఎస్. చక్రవర్తిని నియమించారు. పిడుగురాళ్ల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చక్రవర్తిని ఇక్కడ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా ఇక్కడ విధులు నిర్వహించిన టి. ప్రవీణ్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయంకు బదిలీ చేశారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

మాచర్ల: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని కృష్ణవేణి కాలేజీ యాజమాన్యం వారిచే మంగళవారం కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డైరెక్టర్ వై వెంకట్రామయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముందుకొచ్చి రక్తదానం చేయడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. కృష్ణవేణి కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



మాచర్ల: దేశంలోని ప్రతి ఒక్క భారతీయునికి స్వేచ్ఛా స్వాతంత్రాలు కల్పించిన మహనీయులు, త్యాగధనులను స్మరించుకుంటూ, వారి త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర దినోత్సవ వేడులను జరుపుకోవడం మనందరి అదృష్టమని జీసెస్ మాచర్ల పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేల్పుల దానియేలు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, వాటర్ బాటిళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఉదయభాను, ఆశీర్వాదం, మురళీ, మంద వంశీ, సురేష్, దినేష్, మాగులూరి రాంబాబు, అల్లి అన్నారావు, కొమ్ము ప్రభాకర్, అంబేద్కర్, మాగులూరి ప్రసాద్, ఓర్సు కృపారావు, జలగం నరేష్, ఆరుముళ్ళ పేతురు, ఆలేటి వెంకయ్య, నన్నెపోగు శేఖర్, ఎండూరి మార్కు, కలపాల విజయ తదితరులున్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కలిగిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 15 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్రబాబు మంగళవారం తెలిపారు. నాదెండ్ల మండలం కనపర్రుకు చెందిన గాదె రత్నరాజు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా మద్యం కలిగి ఉండటంతో అతన్ని అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

మాచర్ల: దేశ వ్యాప్తంగా ప్రతి స్వాతంత్య్ర సమరయోధుడ్ని తలుచుకుంటూ 77సం॥రాల స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, అందులో తాను భాగస్వామ్యం కావడం సంతోషకరంగా ఉందని, స్వాతంత్ర ఉద్యమ త్యాగధనుల స్ఫూర్తిని కొనసాగించి ప్రతి ఏడాది ఇదే విధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుందామని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో మొదటగా గ్రంథాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం లాడ్జిల సెంటర్, ప్రభుత్వాసుపత్రిలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆసుపత్రి గౌరవ అధ్యక్షులు డా. రామకోటయ్య, చైర్మన్ బత్తుల ఏడుకొండలు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఈవి రమణ బాబు ఆధ్వర్యంలో, జెడ్పీహెచ్ఎస్ బాలికోన్నత పాఠశాలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొని ఆయా సమావేశాల్లో మాట్లాడి త్యాగధనుల సేవల కొనియాడారు. వేముల దుర్గ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసి 100 మంది మహిళలకు నూతన చీరెలు పంపిణీ చేశారు. రైల్వేగేటు పక్కనున్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో, గుంటూరు రోడ్డులోని గౌతమ్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల నిర్వాహకురాలు సరోజ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ వార్డు కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ఈవి రమణబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సలహా చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డుచైర్మన్ తాడి వెంకటేశవరరెడ్డి, సుబ్బారావు, శ్యామ్యూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసశర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు నేతలు పాల్గొన్నారు.

కారెంపూడి: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం వందేమాతరం జాతీయ గీతాలాపన ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమ సాధనకు కృషి చేసిన మహనీయులందరిన్ని స్మరించుకున్నారు. ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. అలాగే పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ దార్ల జయకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ చక్ర సిమెంట్స్‌లో జీఎం సైదిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్య్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ బహుమానాలు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో స్వాతంత్రదినోత్సవ సంబరాలు వైభవంగా జరిగాయి.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. లాంచీస్టేషన్‌లో యూనిట్ మేనేజర్ వినయతుల్లా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి అనిల్ కుమార్‌రెడ్డి, హరితారిసార్ట్స్‌లో మేనేజర్ శ్రీనివాస్, ఫ్లెటెక్ ఏవియేషన్‌లో కెప్టెన్ మమత, ఫిల్టర్‌హౌస్‌లో రిటైర్డ్ డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరావు, ఏపీఆర్‌జేసీలో ప్రిన్సిపల్ సరోజిని, ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ వైఎస్ఎస్ చౌదరి, పీటీజీ పాఠశాలలో జెడ్పీటీసీ మల్లుస్వామి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎంసి చైర్మన్ సుబ్రహ్మణ్యం, క్యాంప్-1 పాఠశాలలో వెంకటేశ్వర్లు, క్యాంప్-2 పాఠశాలలో మల్లిఖార్జునరావు తదితరులు జెండాను ఆవిష్కరించారు.

మాచర్లలో...

మాచర్ల: 77వ స్వాతంత్య్ర వేడుకలను మాచర్ల పట్టణంలో వాడ వాడలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మాచర్ల కోర్టులో జడ్జి శారదదేవీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ ప్రసాద్ రెడ్డి, మాచర్ల పట్టణంలోని సిఐ టి బాలకృష్ణ, నారాయణ స్కూల్‌లో ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, డా॥ కమలాసనరావు, కిడ్స్ పాఠశాలలో కేసీపీ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షుడు విడేల శ్రీనివాసరావు, చక్రధర్ డిగ్రీ కళాశాలలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ ఎస్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేత, రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో, రామకృష్ణ మఠం, రామకృష్ణ అనాథాశ్రమంలో జెండాను ఎగురవేశారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ లో డిఈ గోపాల్‌సింగ్, సబ్ రిజిస్టర్ ప్రశాంతి, సబ్ ట్రెజరీ ఆధ్వర్యంలో నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

రెంటచింతలలో..

రెంటచింతల: భారతమాతను బానిససంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు తెల్లదొరలను దేశం నుంచి తరిమికొట్టిన ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని జెడ్పీ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య జాతీయ జండాను ఎగురవేసి మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏపి గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల విద్యార్థులు పలువురు దేశ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను తహసీల్దార్ కె.పుల్లారావు, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ షేక్ మస్తాన్‌వలి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సామెల్ రాజీవ్ కుమార్, పీహెచ్‌సీ వద్ద మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, పశువైద్యశాల వద్ద డాక్టర్ బషీర్ జాతీయ జండాను ఎగురవేశారు.

పల్నాడులో వెల్లివిరిసిన జాతీయతాభావం

గురజాల : పల్నాడు జిల్లా గురజాలలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయతా భావం వెల్లివిరిసింది. 1800 అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు చేతబూని శివాని విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు జెండాలను పట్టుకుని పట్టణ పురవీధుల్లో జాతీయతా భావం వెల్లివిరిసేలా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉట్లా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో జాతీయతాభావం కలగాలని ప్రతి ఒక్కరిలో కలుగచేయాలనే ఆలోచనతో ఈ పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

గురజాలలో...

గురజాల : ఎందరో మహనీయుల త్యాగ ఫలం ఈ స్వాతంత్య్రం అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) , నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డిలు అన్నారు. స్థానిక కోర్టులో న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్‌లో బార్ అధ్యక్షుడు , స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ కె అద్దెయ్య, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ పల్లపురాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, కో ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, సబ్ జైలులో జైలు సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎం ఎస్ రాజు, భరత్ సూర్య, జామియా మస్జిద్ నందు ముస్లీం మైనారీల ఆధ్వర్యంలో నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ షేక్ బడేజానీ, షేక్ నాగులుమీరాలు జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల త్యాగముల గురించి వివరించారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి : మహనీయుల ఆశయాలు సాధించాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు.

77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, ముత్యాలంపాడు, తంగెడ హైస్కూల్స్‌లో జాతీయ జెండాను ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి ఎగుర వేశారు. నగర పంచాయతీ కార్యాలయంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నగర పంచాయతీ చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో యార్డు చైర్మన్ కలకండ ఆంధ్రయ్య జాతీయ జెండా ఎగురవేశారు. నగర పంచాయతీతో పాటుగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్, స్కాలర్స్ ఇంటర్నేషన్ స్కూల్ విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. దేశభక్తిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు మహనీయుల వేషధారణ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పిడుగురాళ్లలో..

పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలో మువ్వెనల జెండా రెపరెపలాడింది. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చింతా వెంకట రామారావు అధ్యక్షతన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి మురళీ గంగాధర్ రావు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, గుమస్తాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ పీవీ ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలోన 17 సచివాలయాల్లో ఆయా కౌన్సిలర్లు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలల్లో పాల్గొన్నారు.

మాచర్ల రూరల్‌లో...

మాచర్ల రూరల్: 77సంరాల స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసశర్మ, జూలకంటి వీరారెడ్డి, కౌన్సిలర్లు మందా సామేలు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తదితరులున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బూడిద మంగమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మాచవరంలో...

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో భారత దేశ 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సచివాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.కోటయ్య జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

పిడుగురాళ్లరూరల్‌లో...

పిడుగురాళ్లరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి జాతీయ నాయకులు విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ కాశయ్య, ఎంపీటీసీలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కామేపల్లి గ్రామ సచివాలయం, తుమ్మలచెరువు, కోనంకి, పందిటివారిపాలెం, గుత్తికొండ, జూలకల్లు తదితర గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దుర్గిలో..

దుర్గి: 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దుర్గితో పాటు అన్ని గ్రామాల్లో స్థానిక అధికారులు, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర దిన్సోవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏసూరు సునీత సాయి శంకర్ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాయపాటి మాణిక్యం జెండా ఆవిష్కరించారు. అడిగొప్పలలో సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, ధర్మవరంలో సర్పంచ్ రంగారపు లక్ష్మి వెంకటరెడ్డి, ముటుకూరులో సర్పంచ్ గొంది నాసరయ్య, తేరాల సర్పంచ్ పాకాల బ్రహ్మయ్య, కోలగుట్ల సర్పంచ్ మద్దికర శ్రీనివాసరెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించి దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.



మున్సిపాలిటీలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి వేడుకల్లో పాల్గొన్న పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ పీఆర్కే, అధికారులు



జాతీయ నేతల వివిధ వేషధారణలో విద్యార్థులు



మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో పిడుగురాళ్ల

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో పిడుగురాళ్ల మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోగలుగుతుందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని ప్రతి ఒక్కరు మహాత్మగాంధీ చూపిన మార్గంలో నడవగలుగుతున్నారని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరిస్తున్నారని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా పక్క దేశాలు హింసతో రగిలిపోతుంటే భారత దేశం మాత్ర అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని ఆయన తెలియజేశారు. ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అందజేస్తున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. 400 వందల పడకల హాస్పటల్‌ను త్వరలోనే ప్రారంభించుకోబుతున్నామని ఆయన తెలియజేశారు. 7 వేల మందికి పట్టాలు ఇచ్చి వారికి ఇళ్లు కట్టి ఇవ్వబోతున్నామన్నారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించబోతున్నామని ఆయన తెలియజేశారు. ప్రధాన రహదారిలన్ని వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా తీర్చామని తెలియజేశారు. వచ్చే నెలల్లో బైపాస్ రోడ్డు పూర్తి చేయబోతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, కమీషనర్ ఎ. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ప్రత్యేక వేషధారణలో మాదినపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



ఆర్డీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ



రెంటచింతలలోని రైతు భరోసాకేంద్రం వద్ద మహాత్మగాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తూ..



వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ, సిబ్బంది



విజయపురిసౌత్‌లోని లాంచీస్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న అధికారులు, సిబ్బంది



దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం



పిడుగురాళ్ల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న నేతలు



జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి



మాచవరం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న అధికారులు



ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బూడిద మంగమ్మ